


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

16 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### తెలంగాణ ఉద్యమ కారుల బస్సు యాత్రకు

# స్వాగతం

◆ స్వాగతం పలికిన ఉద్యమకారుల ఫోరం నేతలు




**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 15:–**తెలంగాణ ఉద్యమ కారులకు తగిన గుర్తింపునివ్వాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు చీమ శ్రీనివాస్, పటోళ్ల సురేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుండి బయలు దేరిన బస్సు యాత్రకు నల్లగొండలో మిర్యాలగూడ బీసీ జేఏసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్ రాపోలు పరమేశ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ఉద్యమించిన ఉద్యమ కారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వకుండా విస్మరించిందన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉద్యమ కారులకు పెన్షన్ తదితర డిమాండ్లతో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రం లో జిల్లాలలో దక్షిణ తెలంగాణా ఉద్యమ కారుల బస్సు యాత్ర ను తల పెట్టిందన్నారు. ఉద్యమకారులు ఉద్యమం లో డబ్బులు ఖర్చు పెట్టుకుని కేసుల పాలయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో బిఆర్ఎస్ కూడా ఉద్యమ కారులను పట్టించు కోలేదన్నారు. తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సమస్యల పరిష్కారమయ్యే వరకు శాంతియుతంగా ఉద్యమిస్తామన్నారు.కార్యక్రమంలో మీడియా అధికార ప్రతినిధి తాడూరు గగన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జానకిరెడ్డి, టీయూఎఫ్ టీవి చైర్మన్ వెంగళ భాస్కర్, ఉద్యమకారులు కొండ స్వామి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్, మేడ్చల్ జిల్లా మీడియా ప్రతినిధి దాసారం శ్రీనివాస్, కార్యాలయం ఇంచార్జ్ అవినాష్ ఊటుకూరి గిరి, గంజి వెంకటేశం, శ్రీనివాస్, (ఐఎన్టియుసి.327) నాయకులు ఎం రమేష్ రెడ్డి, విశ్వం, ముక్కుమూడి శ్రీనివాస్, రాంబాబు, వంశీ, చింత పరమేష్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ముగిసిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికలు






### సీతారాం ఏచూరి స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలకు

# సిద్ధం కావాలి

◆ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ




**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 15:–** సీతారాం ఏచూరి స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కోరారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం మిర్యాగూడ పట్టణంలోని యుటీఎఫ్ ఆఫీస్ లో జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏచూరి మరణం విద్యార్థి ఉద్యమానికి భారత దేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఏచూరి చిన్న తనం నుంచే వామపక్ష ఉద్యమాల్లో చాలా చురుకుగా పని చేసేవారని ఏచూరికి నల్లగొండ జిల్లాతో చాలా సంబంధాలు కూడా వున్నారన్నారు. ఈ సందర్భంగా వారి కి నివాళిఅర్పిస్తూ ఏచూరి ఇచ్చిన స్ఫూర్తితో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు..1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన సీతారాం ఏచూరి జెఎన్ యులో చేరి యూనివర్శిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977–78 వరుసగా 3 సార్లు జెఎన్ యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో దేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బాలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాలలో విజయ బావుట ఎగురవేసిందని తెలిపారు.విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ యాత్రలో వచ్చిన సమస్యలను తక్షణమే జిల్లా అధికారులు దృష్టి తీసుకెళ్ళి జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇచ్చి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు నిరంతరం పోరాటం చేయాలని అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచుతామన్నా ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని పెండింగ్లో వున్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేందుకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో తాహసిల్ ఆఫీసులలో తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం కదలించాల్సిన అవసరం ఎంతైనా వుంది, విద్యార్థుల సమస్యల పరిష్కారంకై ఈ నెల 20, 21, 22తేదిలలో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గం కేంద్రాల్లో 24గంటల దీక్షలకు పిలుపు నిచ్చామన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కొరకు మొద్దు నిద్రలో వున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈనెల25న చలో హైదరాబాద్ లో జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విద్యార్థుల హక్కులు సాధించుకునే వరకు విద్యార్థీ ఉద్యమాలు నిరంతరం కొనసాగాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ రమావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వేంకటేష్, కోరే రమేష్ ముస్కు రవిందర్, జగన్, వీరన్న, చందు, నవదీప్,

## సాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ పునర్నిర్మాణ పనులు

### త్వరలో పాక్షిక పట్టణానికి కనెక్షన్లు?!





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 15:-** మిర్యాలగూడ పట్టణంలో 15 సంవత్సరాల క్రితం చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీకు పాక్షికంగా మోక్షం కలుగునుంది. సుమారు 47 కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్మాణం ఆలస్యమవుతుండటంతో వ్యయం పెరుగుతూ పోయింది. 70 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసిన పూర్తి కాలేదు. డ్రైనేజీ పైపులు తాళ్ళగడ్డ, రాంనగర్ రెండు మురుగు నీటి శుద్ధి ప్లాంటు (ఎస్టిపి)కు కలుపుతూ నిర్మించాలి. రాంనగర్ ప్లాంటు, పైపు లైన్లు అసంపూర్తిగా ఉండగా, పూర్తయిన తాళ్లగడ్డ ప్లాంటుకు పైపు లైన్లు పూర్తి చేశారు. పట్టణంలో పాక్షికంగా పూర్తైన తాల్లగడ్డ ప్లాంటుకు కలుపుతూ వేసిన పైపులైన్లు స్తంభించి పోవడంతో మ్యాన్ హెూల్స్ శుభ్రం చేసే పనులు చేపట్టారు. కొన్ని చోట్ల ధ్వంసమైన మ్యాన్ హెూల్స్ ను నిర్మించారు. మూతలు బిగించారు. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో మురుగు కాల్వలు లేకుండా ఉన్న చోట కొంత మంది అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలోకి ఇళ్లనుండి కనెక్టు చేసుకున్నారు. అదేవిధంగా కొన్ని చోట్ల మ్యాన్ హెూల్స్ ధ్వంసమైనాయి. ధ్వంసమైన మ్యాన్ హెూల్స్ లో చెత్తా చెదారం తొలగించి ప్రజారోగ్య శాఖ వారు పునర్ని ర్మిస్తున్నారు. మొత్తం మీద పదిహేనెళ్ల తర్వాత పాక్షికంగా మోక్షం లభిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు,

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి

**పెన్పహాడ్,సెప్టెంబర్ 15( నవభూమి)** మండల పరిధిలో ని మాచారం గ్రామపంచాయతీ గుడి బండ తండా ఆవాసం లో శని వారం రాత్రి గణపతి దేవుడు వద్ద అన్న దానం కార్యక్రమం లో ముఖ్య అతిధి గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి విచ్చేసి అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గా వారు మాట్లాడుతూ అన్నిటికీ మూలమైన ఆత్మ, ఆత్మ నుంచి ఆకాశం, ఆకాశం నుంచి వాయువు, వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి నీరు, నీటినుంచి పృథివీ, నేల నుంచి ఔషధాలు, వాటినుంచి అన్నం, దాన్నుంచి ప్రాణులు– ఇదీ క్రమం. ఈ గొలుసును (శృంఖల) పట్టుకుని వెనక్కి వెళ్తే దానికి మూలమైన ఆత్మ, ఆత్మకు మూలమైన పరమాత్మ కనిపిస్తాయి. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం. అని అన్నారు. ఈ కార్యక్రమం లో నవీన్ అనిల్ నితిన్ వీరేందర్ హుస్సేన్ చక్రవర్తి శివ నాగు నాగ సందీప్ రాజేష్ అన్న యువసేన తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికలు

- ఓటుహక్కు వినియోగించుకుంటున్న చేనేత కార్మికులు
- ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు











**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 15** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం స్థానిక కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు సారథిక ఎన్నికల తరపించే విధంగా భారీ కటౌట్ లో ఏర్పాటుచేసి తమ అనుచరులతో ఓటర్లను అభ్యర్థించడానికి తమ గుర్తులను ప్రదర్శించటానికి వినూత్న రీతిలో ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారులు పద్మశాలి మజాన సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు సీత శ్రీరాములు, అంకం మురళి మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మిక సంఘం లో మొత్తం 2555 ఓటర్లకు గాని 2060 మంది ఫోటో హక్కును వినియోగించుకున్నారని వారు తెలిపారు. 16వ తేదీ సోమవారం నాడు స్థానిక డైట్ హౌస్ లో ఉదయం 10 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎస్సై భాస్కర్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు. కాగా ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు భోగ నరసింహ, భారత బాలరత్నం ఏలే బిక్షపతి ,చిక్క కృష్ణ, మంగళపల్లి శ్రీహరి, కర్నాటి అంజమ్మ, సంగం చంద్రయ్య, కడవేరు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గరిడేపల్లి నవభూమి:** మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులో తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అబ్బిరెడ్డి గూడెం క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కీసర జీడయ్య (42) అక్కడికక్కడే మృతి చెందాడు. జీడయ్య గరిడేపల్లి నుంచి అబ్బిరెడ్డిగూడెం మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఫార్చునర్ కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. మృతి చెందిన జీడయ్యకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యం అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఫార్చునర్ కారు ఎవరిది అనేది వివరాలు తెలియాల్సి ఉంది.







## రెడ్డీకాలనీ గణేష్ లడ్డు రూ.3.6 లక్షలకు దక్కించుకున్న మిల్లర్ కుశలయ్య









**మిర్యాలగూడ సెప్టెంబర్ 15:-** మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీ కోదండరామాలయం గణేష్ మండపంలో ఆదివారం జరిగిన స్వామి వారి లడ్డు వేలం పాటలో ప్రముఖ రైస్ మిల్లర్, గీతా మందిర్ కమిటీ అధ్యక్షుడు బండారు కుశలయ్య రూ.3,06,000లు, మూడు లక్షల ఆరు వేలకు దక్కించుకున్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేవాల పురుషోత్తం రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్యామ్ చిలుకూరి పాల్గొన్నారు.బంటుగిరి బ్రదర్స్ ఆధ్వర్యంలో 18వ గణేష్ ఉత్సవ వార్షికోత్సవంలో హనుమాన్ యూత్ అన్నదానం కార్యక్రమానికి డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, బిజెపి నాయకులు కర్నాటి ప్రభాకర్, సాదినేని శ్రీనివాస్, బంటు సైదులు, బంటు ప్రతాప్ బంటుగిరి పృథ్వి సంపత్ శీను ధనంజయ్ శివ సతీష్ సాయి శివ పాల్గొన్నారు

# గణనాథుడి వద్ద మహా అన్నదానాలు

◆ జేపీసీ గణనాథుడు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సభ్యులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 15** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం జేపీసీ గణేష్ రాత్రోత్సవాల పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కర్తలు కౌన్సిలర్ కర్నాటి రవీందర్, నాయకులు కర్ణాటక ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన పంపిణీ భక్తులకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జేపీసీ యువజన సమాఖ్య అధ్యక్షులకు కౌన్సిలర్, సభ్యులు భోగ కిరణ్, భోగ మధు, వలందాస్ అమరేందర్, సబ్బగాని అశోక్, గుండు సూర్య, గంజి రాజు, శంకరప్ప, సంతోష్ తదితరులు ఉన్నారు.కాగా భక్తాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అభినవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగ అన్నదాన కర్తలు రుద్ర బాలరాజ్, వీడంవిష్ణు ,భోగ కిరణ్, జోగులక్ష్మీనారాయణ ,ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీసీ సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలుకార్యక్రమాలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు భక్తాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కడవేరువెంకటేష్ ,అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, కార్యదర్శి వేముల నరేష్, కోశాధికారి వల్లాల బాలరాజ్ సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, సహకోశాధికారి కొయ్యడ లింగస్వామి సభ్యులకు పద్మ రష్,సిద్దుల దయాకర్, బాలకృష్ణ, నరసింహా, తదితరులు ఉన్నారు. తదితరులు ఉన్నారు

## యువతి అనుమానాస్పద స్థితిలో మృతితో...

### ప్రియుడే చంపాడంటు గంటలపాటు బంధువుల ఆందోళన

**మిర్యాలగూడ సెప్టెంబర్ 15:-** దామరచర్ల మండలం పుట్టలగడ్డ తండాలో మౌనిక అనే యువతి అనుమానస్పద స్థితిలో మరణించడంతో ఆమె బంధువులు ఆమెను ప్రియుడు నాగు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు ఆందోళన చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకు వచ్చేందుకు వాడపల్లి పోలీసులు యత్నించగా వారినీ అడ్డుకున్నారు. ఎట్టకేలకు మృతదేహాన్ని మిర్యాలగూడ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. అయితే ఆసుపత్రిలో బంధువులు ఆందోళనకు దిగారు. మృతదేహం మార్చురిలోనే ఉంది, ఆందోళన కొనసాగుతూనే ఉంది. నిందితుడిని పట్టుకు రావాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు ఇవ్వలేదని తెలిసింది. సాయంత్రం 6 గంటల వరకు పోస్టుమార్టం జరగలేదు, నిబంధనల ప్రకారం సోమవారమే పోస్టు మార్టం నిర్వహిస్తారు. ఆసుపత్రిలో ఉదయం 11:30 గంటల నుండి రూరల్, ఒన్ టౌన్ సీఐలు వీరబాబు, నాగార్జున, ఎస్ఐ కృష్ణయ్య, రాంబాబు, ఏఎస్ఐ చంద్రయ్యలు పోలీసు సిబ్బందితో బందోబస్తు రాత్రి 9వరకు నిర్వహించారు.





## గండి పూడ్చివేత పనులు షురూ..!



**నడిగూడెం, -నవభూమి:** సాగర్ ఎడమ కాల్వకు నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం సమీపంలో 132 కి.మీ.వద్ద గండి పడి నేటికి పక్షం రోజులు అయింది. ఇంకా గండి పూడ్చివేత పనులు మొదలు కాకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 1న కాల్వకు గండి పడిన విషయం విదితమే. అధికారులు వారం రోజుల్లో గండి పూడ్చివేత పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. గండి పూడ్చివేతకు రూ.2.10 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. నిధులు మంజూరైన టెండరు ప్రక్రియలో జాప్యం కొనసాగుతుందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. మరమ్మతు పనుల ప్రక్రియ ఇంకా చేపట్టక పోవడంతో ఆయకట్టులో సాగులో ఉన్న పంట పొలాలకు సాగునీరందని పరిస్థితులు తలెత్తుతాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మునగాల హెడ్ రెగ్యులేటర్ నుంచి ఖమ్మం జిల్లా నాయకన్‌గూడెం వరకు విస్తరించి ఉన్న సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని పంట పొలాలకు సాగునీటి సరఫరా నిలిచిపోయింది. గండి పూడ్చివేత పనులు చేపట్టి కాల్వకు నీరు విడుదల చేసేలోగా ఉన్న పంటలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తుతాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హడావుడిగా.. సాగర్ ఎడమ కాల్వ గండిని పరిశీలించడానికి రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం వస్తున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు శనివారం మధ్యాహ్నం నుంచి పనులు మొదలుపెట్టారు. గండి పడిన ప్రాంతంలో పొక్లెయిన్‌తో కాల్వలోకి మట్టి, ఇతర నిర్మాణ సామగ్రి రవాణా చేసేందుకు తాత్కాలికంగా ర్యాంప్ ఏర్పాటు చేస్తున్నారు. రెండు టిప్పర్లతో మట్టిని తోలుతున్నారు. నీటిపారుదల శాఖ జేఈ సత్యనారాయణ మాట్లాడుతూ.. టెండరు ప్రక్రియ పూర్తయినందున, శనివారం పనులు ప్రారంభించామని, వారం, పది రోజుల్లో గండి పూడ్చివేత పనులు పూర్తవుతాయన్నారు.

## జిట్టా బాలకృష్ణకు నాయకుల నివాళులు



**భువనగిరి:–నవభూమి:** భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాలులో జిట్టా బాలకృష్ణారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఆదివారం హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై జిట్టా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి అభిమానులు తరలివచ్చారు. జిట్టా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిట్టా జిల్లాకు, ఈ ప్రాంతానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఏపూరి సోమన్న కళాబృందం పాటలతో నివాళులర్పించింది. కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, శ్రీనివాసులు గౌడ్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ హెూం మంత్రి మహమ్మద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గాదరి కిషోర్, భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం జిట్టా చిత్రపటం వద్ద మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి, నాయకుడు శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు.

## అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

**చౌటుప్పల్:–నవభూమి:** అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ యాదాద్రి నల్గొండ జిల్లా కమిటీల కార్యదర్శిలు గోదా శ్రీరాములు నెల్లికంటి సత్యం తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు వాకిటి సత్తిరెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం పెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని వారి ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. సాయి రెడ్డి స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, గాలయ్య, భాస్కర్, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై విచారణ

**మద్దిరాల, –నవభూమి:** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై శనివారం పాఠశాలలో ఇన్‌ఛార్జి డీఈవో శ్రవణ్‌కుమార్, జీఈసీఈవో పూలమ్ విచారణ చేపట్టారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. విచారణలో భాగంగా ఎస్వో తేజశ్రీ, ఏఎన్ఎం వెంకటమ్మ, హిందీ బోధకురాలు నాగమణికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని.. వారి ఆదేశానుసారం చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు సీఐ శ్రీను, ఎస్సై వీరన్నలు విద్యార్థులను విచారించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ అమీన్‌సింగ్ పాఠశాల తరగతి గదులలో విద్యార్థినులతో మాట్లాడి నివేదికను ఉన్నతాధికారులకు పంపానని 'న్యూస్‌టుడే'కు వివరించారు.



### రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే

# కమ్యూనిస్టులు కర్తవ్యం

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి
- పోరాటాలతో మద్దతు పొందగలుగుతాం
- సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 15:–**మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం గా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు ఉమ్మడి గ్రామ పంచాయతీ సిపిఎం శాఖల మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూ మరొక పక్క ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని ప్రజా సమస్యల పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఏ రూపంలో వచ్చిన మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దని వారు ప్రజల హక్కులను గుర్తు చేశారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ అమల్లో జరుగుతున్న అవకతవకలు జరక్కుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు సందర్భంగా పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల మీద పోరాటాల సిద్ధం కావాలని, ముఖ్యంగా సాగు నీటి సమస్య నియోజకవర్గంలో ఉందని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే నియోజకవర్గంలో ప్రజలుకుంటున్న స్థానిక సమస్యల మీద కూడా ఉద్యమించాలని ఆయన సందర్భంగా కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నిజానికి వామపక్ష పార్టీల ప్రధాన నాయకత్వం మరణించినప్పుడు వారి పార్ధీవదేహాలను ఆయా వైద్య కళాశాలలకు దానం చేస్తున్నారని, ముఖ్యంగా సిపిఐఎం అగ్రనాయకత్వం జ్యోతిబాసు, బుద్ధదేవ్ భట్టా చార్య, పార్లమెంట్ స్పీకర్ సోమ్నాధ చటర్జీ, అనిల్ బిస్వాస్, బెనోయ్ చౌదరిలున్నారన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డివి కృష్ణ భౌతికాయాన్ని కూడా ఆస్పత్రికి ఇచ్చారన్నారు. ఎంతోమంది వామపక్ష నాయకుల పార్థివ దేహాలను వైద్య, విద్య, పరీక్షల కోసం వైద్య కళాశాలకు ఒక పద్ధతిగా ఇచ్చారన్నారు. ఏ మతాచారాలకు సంబంధం లేకుండా చావును సైతం సమాజపరం చేయటం అంటే ఇదేనని చనిపోయిన తరువాత కమ్యూనిస్టుల భౌతిక దేహాలు కూడా ఈ సమాజానికి సేవ చేస్తున్నాయన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డీ.మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్రెడ్డి, రాగిరెడ్డిమంగారెడ్డి, సమన్వయ కార్యదర్శి బొగ్గారపు కృష్ణయ్య, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, బొగ్గారపు శ్రీనివాస్, మంగ, గోపి, పెద్దరపు లింగయ్య, బాలాజీ, సత్యనారాయణ, శ్రీనునాయక్, మల్లయ్య పాల్గొన్నారు





### పడకేసిన ప్రజా పాలన కుంటుపడుతున్న

# గ్రామాల అభివృద్ధి

- వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి:సిపిఎం మండల నాయకులు ఎస్ కె యాకూబ్

**గరిడేపల్లి సెప్టెంబర్ 15(నవభూమి)** గ్రామ అబివృది కుంటూ పడిపోతుందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనీ సిపిఎం మండల నాయకులు ఎస్ కె యాకుబ్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్ లు లేక పారిశుధ్యం పడేసిందని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి పాటు పాటుపడాలని అన్నారు. ఇటీవల కాలంలో వచ్చిన భారీ వర్షాలకు కొన్ని గ్రామలలో తాగునీటి పైపు లైన్లు లీకై డ్రైనేజీ వాటర్ ఆ పైప్స్ లోకి వెళ్ళటం వాళ్లన ఆ నీళ్ళు తాగి ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నరాన్నారు. గ్రామలలో విదిలైట్ వేసి బీచింగ్ పౌడర్ జల్లి గ్రామ సభలు ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా కొత్త పెన్షన్లకు అప్లికేషన్ ఇవ్వకపోవడం పాత పెన్షన్స్ పెంచకపోవటం దురదృష్టకరం అన్నారు. గ్రామాల అభివృద్ధికై అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి రేవూరి, తిరపయ్య, చిలక గామయ్య, మార్కపొడి వీరస్వామి, కోట సైదయ్య, నాగలి రాంబాబు, కందుకూరి శ్రీనివాస్, నాగవెల్లి పుల్లమ్మ, చిన్నపంగు వెంకన్న, బిక్షమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీని ఆదరిస్తున్న తెలంగాణ ప్రజలు




**భువనగిరి -నవభూమి:** అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది మంది చొప్పున ఎమ్మెల్యేలు, ఎంపీలను, ఓ ఉపాధ్యాయ ఎమ్మెల్సీని గెలిపించడం ద్వారా తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి, కర్ణాటక ఎమ్మెల్యే అభయ్‌పాటిల్ అన్నారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తుండటం, రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్న ప్రజల మనోగతాన్ని గౌరవిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులదేనన్నారు. ఈ దిశగా రాష్ట్ర నాయకత్వంతోపాటు జిల్లా, స్థానిక నాయకులు ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ విఫల రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, పాలనను విస్మరించి ఇరుపార్టీలు కూడా చౌకబారు ప్రచారానికి దిగజారాయని విమర్శించారు. సభ్యత్వ నమోదుపై నిర్లక్ష్యం చూపరాదని, లక్ష్యాన్ని చేరేలా అన్నిస్థాయిల నాయకులు కృషి చేయాలన్నారు. సభ్యత్వ నమోదు పూర్తయ్యే వరకూ రోజువారీగా పర్యవేక్షిస్తామని, సభ్యత్వ నమోదుతో పార్టీకి మరింత జోష్ రానుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు, సభ్యుడు మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, జిల్లా సభ్యత్వ నమోదు ప్రముఖ్ చాడ శ్రీనివాసరెడ్డి, చందా మహేందర్‌గుప్తా, ఊట్కూరి అశోక్‌గౌడ్, సుర్వి లావణ్య, రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్లకు మోక్షం

**సూర్యాపేట -నవభూమి:** నియామకమైన పాఠశాల నుంచి మరో పాఠశాలకు బదిలీ కోసం మోడల్ స్కూల్ టీచర్లు 11 ఏళ్లల ఎదురుచూశారు. ఎట్టకేలకు వా రి నిరీక్షణ ఫలించి ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం 2013-14లో మోడల్ స్కూళ్లను ప్రారంభించింది. అప్పుడు నియామకమైన వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు నేటికీ బదిలీకి నోచుకోలేదు. సాధారణంగా ఎనిమిదేళ్లకు ఉపాధ్యాయుల బదిలీలు చేపడుతుంటారు. కానీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు మాత్రం 11 ఏళ్లుగా చేపట్టలేదు. దీంతో నియామకమైన పాఠశాలలోనే వారు ఇంతకాలం విధులు నిర్వహిస్తూ వచ్చా రు. ఇది కొంత మంది ఉపాధ్యాయులకు ఉపయోగకరమైనా, మరికొంత మంది ఉపాధ్యాయులకు మాత్రం ఇబ్బందిగా మారింది. బదిలీలు చేపట్టాలని మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పలు మార్లు ప్రభుత్వానికి విన్నవించారు. ప్రభుత్వం బదిలీలు చేపట్టాలనే ఆలోచన చేసి వెబ్ ఆప్షన్లు ఇచ్చింది. ఆ తరువాత కొంతమంది ఉపాధ్యాయులు సీనియారిటీ, సర్వీస్ పాయింట్ల విషయంలో కోర్టును ఆశ్రయించారు. దీంతో బదిలీల ప్రక్రియకు బ్రేక్ పడింది. తాజాగా, కోర్టు బ దిలీలు చేసుకోవచ్చని తీర్పురావడంతో ప్రభుత్వం వెంటనే బదిలీల ప్రక్రియను పూర్తి చేసింది. ఉమ్మడి జిల్లాలో 33 మోడల్ స్కూళ్లు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 33 మోడల్ స్కూళ్లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 9, నల్లగొండ జిల్లాలో 17, యాదాద్రి జిల్లాలో 7 పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల్లో వివిధ సబ్జెక్టులకు సంబంధించి మొత్తం 560 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వీరందరికీ బదిలీల ప్రక్రియను అధికారులు శనివారం పూర్తి చేశారు. దీంతో ఉపాధ్యాయులందరు బదిలీ అయిన పాఠశాలల్లో రిపోర్ట్ చేశారు.




### గుర్తుందా.. సైకిల్ కిరాయి..

# గంటకు రూపాయి



**మోత్కూరు, -నవభూమి:** హోదాకు హుందాయ్.. సవారీకి సఫారీ.. స్తోమతకు స్కోడా కార్లను కొనుక్కునే రోజులివి.. పక్క బజారులో కిరాణాకొట్టుకు వెళ్లాలన్నా బండి తీయాల్సిందే..! పెట్రోల్ ధర భగ్గుమన్న రోజే ఆందోళన.. తర్వాత రోజు నుంచి మళ్లీ పాతబాటే..! సైకిల్ సవారీతో ఆరోగ్యం.. వ్యాయామం.. లభిస్తుందని ఎవరైనా సలహా ఇస్తే పెడచెవిన పెడుతుంటారు. కానీ కొందరు ఆర్థికంగా స్థిరపడినా.. ఉద్యోగం చేస్తున్నా.. ఆరోగ్యం పదిలంగా ఉంచుకొంటూ సైకిల్ తొక్కుతున్న వారు మన మధ్యనే ఉన్నారు. పైగా ఇదీ పర్యావరణానికి మేలు కలిగిస్తుందని చెబుతున్నారు. సైకిల్‌తో ఇలా.. ఉపాధ్యాయులు ఎక్కువగా సైకిల్‌పై మక్కువతో వాడుతున్నారు. ద్విచక్రవాహనం ఉన్నా కూడా వినియోగిస్తున్నారు. అనేక మోడల్‌లలోని సైకిళ్లను యువకులు, విద్యార్థులు వినియోగిస్తున్నారు. సైకిల్ గంటకు రెండున్నర కి.మీ. వేగంతో తొక్కితే దాదాపు 300 కేలరీలు శక్తి ఖర్చవుతుంది. ఒకనాడు..గ్రామాల్లో, మండల కేంద్రాల్లో సైకిల్ స్టాండ్ (టాక్సీలు)లు ఉండేవి. అక్కడ సైకిళ్లు కిరాయికి ఇచ్చేవారు. గంటకు 25 పైసలు, రోజుకు రూ.2 చొప్పున కిరాయికి తీసుకొని సైకిల్ ఇచ్చేవారు. కాలక్రమంలో గంటకు రూపాయికి చేరింది. ఆ తరువాత కాలంలో అద్దెకు ఇవ్వడం కనుమరుగైంది. సైకిల్ నేర్చుకోవాలంటే.. ముందు 'కాంచి' అంటే, పైపుల మధ్యలోంచి కాలుపెట్టి ఒకచేత్తో హేండిల్, మరోచేత్తో సీటు పట్టుకొని తొక్కడం. ఊరికి వెళ్లాలంటే సైకిల్ అద్దెకు తీసుకునేవారు. కొత్తగా సైకిల్ కొనుక్కోగానే వెనకాల పేరు రాయించుకునేవారు. అద్దె సైకిళ్లకు ఆ షాపు పేరుతో పాటు నెంబర్ కూడా ఉండేది. సైకిల్‌పై ఒకరు వెనక, మరొకరు ముందర కూర్చొని ముగ్గురు వెళ్లేవారు. ఎక్కడైనా మరమ్మతులకు గురైతే ఓ సంచి, అందులో సామగ్రి, గాలి పంపు వెంట ఉండేవి. ఆ రోజుల్లో పిల్లలకు ప్రత్యేకంగా సైకిళ్లు ఉండేవి కావు. పెద్ద సైకిళ్లనే కాంచి తొక్కేవారు. ఆ రోజుల్లో సైకిల్ ఉందంటే.. అదొక గుర్తింపుగా భావించేవారు. సైకిల్‌కు బెల్‌తో పాటు రాత్రైతే లైట్ కోసం వెనకాల టైరుకు డైనమో ఉండేది. దాన్ని ఆన్‌చేస్తే టైర్‌తో పాటు తిరుగుతూ కరెంటు ఉత్పత్తి అయి ముందర లైట్ వెలిగేది. ఆ రోజుల్లో రాయల్, అట్లాస్, హెర్క్యులెస్, హీరో కంపెనీల సైకిళ్లు ప్రాచుర్యంలో ఉండేది. పెళ్లిలో వరుడికి సైకిల్‌ను కట్నం కింద ఇచ్చేవారు. రోజుకు 30 కి.మీ. పైగా..బైరోజు వెంకటాచారి గ్రామీణ డాక్‌సేవక్ మేల్స్ డెలివరీ మాది అమ్మనబోలు గ్రామం. మోత్కూరు పోస్టాఫీసులో జీడీఎస్‌ఎండీగా పని చేస్తున్నాను. మా ఊరి నుంచి మోత్కూరుకు రావడం, పట్టణంలో తిరిగి ఉత్తరాలు, తదితరాలు పంచడం కోసం రోజూ 30 కి.మీ.కి పైగా సైకిల్ పైనే తిరుగుతాను. 1994 నుంచి ఈ సైకిల్ ప్రయాణం సాగుతుంది. ఇప్పటికీ మూడు, నాలుగు సైకిళ్లు మార్చాను. సైకిల్‌పై తిరగడం వల్ల 64 ఏళ్ల వయస్సులో కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటున్నాను.

# చేతికి చిక్కిన మదర్ డెయిరీ

**హయత్‌నగర్, -నవభూమి:** చైర్మన్‌గా కాంగ్రెస్ బలపర్చిన మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవం మధుసూదన్‌రెడ్డికి ఎన్నిక పత్రం అందజేసి అభినందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు ఉమ్మడి నల్గొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం(మదర్‌డెయిరీ-నార్ముల్) చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గుడిపాటి మధుసూదన్‌రెడ్డి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హయత్‌నగర్‌లోని మదర్‌డెయిరీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎన్నికల్లో మధుసూదన్‌రెడ్డి ఒక్కరే పోటీలో ఉండగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. పాలకవర్గంలో 15 డైరెక్టర్ స్థానాల్లో శుక్రవారం ఆరు స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ మద్దతుదారులు ఆరుగురు గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లలో మధుసూదన్‌రెడ్డి ఉన్నారు. ఆయనను చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ రంగంలోకి దించింది. మెజార్టీ సభ్యుల మద్దతు ఉండటంతో భారాస నుంచి ఎవరూ పోటీ చేయలేదు. దీంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు. నూతన చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో పాటు కొత్తగా ఎన్నికైన డైరెక్టర్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సంబంధిత పత్రాలు అందజేసి అభినందించారు. పాలక మండలి, అధికారులు, సిబ్బంది సహకారంతో డెయిరీని సమర్థంగా నడిపిస్తామని నూతన చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. డెయిరీ ప్రస్తుత చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మాజీ చైర్మన్లు గుత్తా జితేందర్‌రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, ఎండీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. చైర్మన్, మరో ఇద్దరు డైరెక్టర్లకు ఐదేళ్లు.. ఇంకో ముగ్గురికి నాలుగేళు ..నూతనంగా ఎన్నికైన ఆరుగురు డైరెక్టర్ల పదవీకాలాన్ని లాటరీ ద్వారా నిర్ణయించారు. పాలకవర్గం ఎన్నికల నిబంధన ప్రకారం ఆరు స్థానాల్లో ముగ్గురికి ఐదేళ్లు, మిగతా ముగ్గురికి నాలుగేళ్ల పదవీకాలం ఉంటుంది. చైర్మన్‌గా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, బత్తుల నరేందర్‌రెడ్డి, అగ్రాల నర్సింహరెడ్డి డైరెక్టర్ పదవీకాలం ఐదేళ్లు. కల్లెపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు, మండలి జంగయ్య నాలుగేళ్లు పదవిలో ఉంటారు. రూ.4 ప్రోత్సాహకం ఇప్పించాలి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాడి రైతులకు లీటర్‌కు రూ.4 చొప్పున ప్రోత్సాహకం అందించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో డెయిరీకి పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లాభాల బాట పట్టించాలి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి నష్టాల్లో ఉన్న డెయిరీని లాభాల బాట పట్టించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చే పాలు ఎక్కువగా విక్రయాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మన రైతుల నుంచి సేకరించే పాలు అత్యధికంగా విక్రయించేలా కృషి చేయాలని సూచించారు.

